ప్రజా విశ్వంభర V3 NEWS

ఎనోబుల్ ఫౌండేషన్ సంస్థ సేవలు మరువలేనివి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్

విశ్వంభర, సూర్యాపేట : మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలమర్రి స్కూల్ నందు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారి ఆర్థిక సహాయంతో ఎనోబుల్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో పాఠశాలలో మరమ్మతులు, సుందరీకరణ పనులు, టాయిలెట్స్ పనులు చేపట్టి, STEAM LAB (Science and Technology Engineering Maths, ఆర్ట్స్ lab) ఏర్పాటు మరియు విద్యార్థులకు కావలసిన క్రీడా సామాగ్రి అందజేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఎనోబుల్ ఫౌండేషన్ సంస్థ ను అభినందిస్తూ వారి యొక్క సేవలు మరువలేనివని ముందు ముందు కూడ జిల్లాలోని పాఠశాలలను దత్తత తీసుకొని కావలసిన మౌలిక సదుపాయాలు మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు కావలసిన ల్యాబ్స్, క్రీడా సామాగ్రిని అభివృద్ధి చేయాలని, విద్యార్థులు కూడ వీటిని ఉపయోగించుకొని నైపుణ్యం పెంచుకోని మంచిగా చదువుకోవాలని, చదువులతోపాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు తదుపరి పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి ఉపాధ్యాయులను విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, హెడ్ మాస్టర్ జనార్ధన్, తాసిల్దార్ కృష్ణయ్య ,జిఐసి ప్రతినిధులు శ్వేత, శుభధ, ఎనోబుల్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు శారద,జయరాజ్ మెహతా, శ్రావణ్ జైస్వాల్, వార్డ్ కౌన్సిలర్ నాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సోమమ్మ, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సేవలో శ్రీ వాసవి సేవాసమితి

విశ్వంభర, సూర్యాపేట : హనుమజ్జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం లోని శ్రీ తహశీల్దార్ రోడ్ లో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళ వారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునుండే పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా కమిటీ స్వామి వారి దర్శనం కు వచ్చిన భక్తులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. శ్రీ వాసవి సేవాసమితి అధ్యక్షులు బచ్చు పురుషోత్తం కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవాసమితి స్థాపించిన కొద్ది రోజుల్లో ఎన్నో సేవలు అందించినట్లు తెలిపారు.అందులో భాగంలో హనుమజ్జయంతి సందర్భంగా భక్తులకు అరటి పండ్లు పంపిణీ చేసి నట్లు తెలిపారు.సమాజ , ఆధ్యాత్మిక ,సేవలో భాగస్వామ్యం కావాలని అనుకునే భక్తులు శ్రీ వాసవి సేవాసమితి లో సభ్యులుగా చేరవచ్చు అని తెలిపారు.

విద్యార్థులు స్వీయ రక్షణ, శారీరక ధారుడ్యం కోసం కరాటే నేర్చుకోవాలి

విశ్వంభర, రామన్నపేట : యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ముసిపంపుల గ్రామంలోని భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో భాగంగా ఉచిత కరాటే శిక్షణ కేంద్రాన్ని ఆ గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. కరాటే వంటి యుద్ధ కళలు విద్యార్థుల్లో ధైర్యాన్ని పెంచడమే కాకుండా స్వీయ రక్షణకు కూడా ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచితంగా శిక్షణలు అందించడం జరుగుతుందని అన్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు క్రీడలు, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రాచకొండ రాజు, నాయకులు తాళ్ళపల్లి జితేందర్, గంటెపాక శివ కుమార్, తొలుపునూరి చంద్రశేఖర్, బూడిద బిక్షం, జంపాల ఉమాపతి, ఆకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రవాణా నిర్మూలన కోసం చెక్ పోస్ట్ ల ఏర్పాటు

విశ్వంభర,సూర్యాపేట: పశువుల అక్రమ రవాణా, ఇసుక, పరి ధాన్యం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసు శాఖ పటిష్ట నిఘా ఉంచినదని ఎస్పి నరసింహ తెలిపినారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో 24 గంటలు విసృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికిచేస్తునట్లు తెలిపినారు. సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి 65 పై టేకుమట్ల వద్ద అంతర్ జిల్లా చెక్ పోస్ట్ జిల్లా ఎస్పీ నరసింహ సందర్శించి వాహనాల తనిఖీలను పరిశీలించారు. చెక్ పోస్ట్ రికార్డులను పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సాధారణ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. తనిఖీల సమయంలో చెక్ పోస్ట్ సిబ్బంది స్వీయ రక్షణ జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాలలో అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ చెక్ పోస్ట్ ల ద్వారా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానత వ్యక్తులకు కదలికలపై పూర్తిస్థాయి నిగా ఉంచామని అన్నారు. వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా, పీడీఎస్ బియం, ఇసుక, పశువుల అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిగా ఉంచి రాత్రిం బవళ్ళు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడినట్లైతే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు వ్యవసాయ అవసరాల నిమిత్తం సంతలో కొనుగోలు చేసిన పశువుల రవాణా చేస్తే సంత అధికారులు, పశువుల వైద్యుల అనుమతి పత్రాలు వెంట తీసుకువెళ్ళాలి అన్నారు. ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్, చెక్ పోస్ట్ విధులు నిర్వహణ సిబ్బంది, జాతీయ రహదారుల సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ఎల్లమ్మ కళ్యాణమహోత్సవం

విశ్వంభర, ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ పోచారం ఇస్మాయిల్ ఖాన్ గూడలో లలిత కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ స్వామి దేవత సహిత రేణుక ఎల్లమ్మ దేవి 37వ ఎల్లమ్మ కళ్యానమహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు కళ్యాణంలో భాగంగా అగ్నిగుండాలు, ఈర బోనం,పెద్ద పట్నం,శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణమంతా మారు మోగింది.ఈ సందర్భంగా ఈగ మధు మాట్లాడుతూ రెండు రోజులు పాటు అమ్మవారి త్రీరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమం లో ధర్మకర్తలు ఈగ లాస్య మధు ,ఈగ నందిని రాము ఈగ వెంకటేష్, ఈగ శ్రీశైలం , స్థానిక ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ డీఈవోపై వెంటనే చర్యలు తీసుకోవాలి

విశ్వంభర, బషీర్ బాగ్ : అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మహబూబ్ నగర్ డీఈవోపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆయనను కాపాడుతున్న ఉన్నతాధికారి ఎవరో బయటపెడతామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ హెచ్చరించారు.మంగళవారం సైఫాబాదులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ కు 18 నెలల క్రితం ఖమ్మం డీఈవో కార్యాలయంలో ఏడిగా పోస్టింగ్ ఇచ్చి, మహబూబ్ నగర్ డీఈవోగా ఇంచార్జి బాధ్యతలు ఇచ్చారన్నారు.ఏడిగా జాయిన్ కాకపోవటంతో ఖమ్మం కలెక్టర్ తిరస్కరించడంతో అక్కడి నుంచి సూర్యాపేట డిఈఓ కార్యాలయ ఏడిగా పోస్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.ఖమ్మంలో ఏడిగా జాయిన్ కాకుండా మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయానికి సక్రమంగా రాకుండా 18 నెలల పాటు జీతం పొందని ప్రవీణ్ కుమార్ కు మళ్లీ సూర్యాపేట ఏడిగా పోస్టింగ్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.. ఉన్నతాధికారులు ఈ విధంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని, ఇలాంటి అవినీతి అధికారికి కొమ్ముకాయటం సరికాదన్నారు. అక్రమ డిప్యూటేషన్లు, పాఠశాలలకు అక్రమ అనుమతులు, అక్రమ అప్ గ్రేడ్లు, కార్పొరేట్ పాఠశాలలకు తక్షణమే అనుమతులు ఇవ్వడం వంటి తదితర అక్రమాలకు పాల్పడుతున్న డిఇఓ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించకపోవడం, ప్రభుత్వ ఉద్దేశాన్ని నెరవేర్చకపోవడం వంటి ఒంటెద్దు పోకడలు చేస్తున్నాడని, డీఈవో నిర్వాకం వల్ల కొంతమంది కేజీబీవి టీచర్లకు ఏడాది నుంచి జీతాలు కూడా రావటం లేదని మండిపడ్డారు.మహబూబ్ నగర్, దేవరకద్ర ఎమ్మెల్యేలు విద్యాభివృద్ధికి కృషి చేస్తుంటే ఇలాంటి అవినీతి అధికారుల తీరు వల్ల ప్రభుత్వ లక్ష్యానికి జిల్లాలో తూట్లు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు మూడు రోజుల్లో డీఈవోపై చర్యలు తీసుకోకపోతే బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు యశ్వంత్ గౌడ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి కానుకగా 10,116 రూపాయలు

విశ్వంభర, మహేశ్వరం : కందుకూరు మండల కేంద్రం లోని ఆడపడుచులకు పెళ్ళి కానుక ఉప సర్పంచ్ సాడెపు మమత వెంకటేష్ గౌడ్ ఇచ్చిన మాట ప్రకారం కందుకూరు చౌరస్తాలో పేదింటి ఆడపడుచు బిడ్డ కి పెండ్లి కానుక గా ఉప సర్పంచ్ సాడపు మమత వెంకటేష్ గౌడ్, 10,116 రూపాయలు కానుకగా ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు సరికొండ జగన్, బంటారం శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఫయ్యూ గణేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల వేతనాల పెంపు

విశ్వంభర, హైదరాబాదు : తెలంగాణలో బీడీ కార్మికుల కనీస వేతనాలను యాజమాన్యాలు పెంచినట్లు ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్‌రాజ్ తెలిపారు. వెయ్యి బీడీలకు రూ.275.23 చెల్లించేందుకు అంగీకరించారని పేర్కొన్నారు. నెలవారీ వేతనంపై పనిచేసేవారికి రూ.2200 పెంపు అమలులోకి వస్తుందని తెలిపారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కొనసాగించేందుకు యాజమాన్యాలు ఒప్పుకున్నాయని చెప్పారు. ఈ ఒప్పందం చర్చల్లో ఎఐటియుసి, టియుసిఐ తదితర కార్మిక సంఘాలు పాల్గొన్నట్లు తెలిపారు.

హసన్ పర్తి సిఐ ని కలిసిన ప్రజాసంఘాల బృందం

విశ్వంభర, హనుమకొండ : మన్నే బాబురావ్ జె యం యం జాతీయ ఉపాధ్యక్షులు, పుట్ట రవి యంఅర్పియస్ జాతీయ నాయకులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుహనుమకొండ జిల్లా హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ కు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిఐ గా వచ్చి పదవి బాధ్యతలు స్వీకరించిన ఏ ,మహేందర్ ను ప్రజాసంఘాల ఆద్వర్యంలో కలిసి శాలువతో సన్మానించి, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని అందజేయడం జరిగిందని, మహానీయులైన ఈ దేశ మూలవాసుల అడుగుజాడల్లో నడిచి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని,మన్నె బాబురావ్ ,పుట్ట రవి, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ సిఐని కోరడం జరిగిందని అన్నారు.మంగళవారం నాడు డిబిఎఫ్ బృందం ఆద్వర్యంలో హసన్‌పర్తి పోలీస్ స్టేషను కు నూతనంగా వచ్చిన సిఐ మహేందర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిదిలోని గ్రామాలలో దళితుల, గిరిజనుల సమస్యలు తమ దృష్టికి వచ్చిన వాటిని పరిష్కరించే దిశగా చూడాలన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన చైతన్యంతో పనిచేస్తూ పేదలకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు రాంచందర్ రావ్,డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బిర్యానీలో ఈగలు.. పిస్తా హౌస్‌లో కస్టమర్‌తో వాగ్వాదం

విశ్వంభర, మహేశ్వరం : మహేశ్వరం మండలం తుక్కుగూడలో ఉన్నటువంటి పిస్తా హౌస్‌లో ఆహార నాణ్యతపై మరోసారి విమర్శలు వెల్లువెత్తాయి. తుక్కుగూడకు చెందిన అంగోత్ సందీప్ తన కుటుంబ సభ్యులతో కలిసి హోటల్‌కు వెళ్లి జఫ్రాని చికెన్ బిర్యానీ ఆర్డర్ చేశారు, బిర్యానీ తింటుండగా అందులో ఈగలు కనిపించడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు, దీనిపై హోటల్ సిబ్బందిని ప్రశ్నించగా, సమస్యను పరిష్కరించాల్సిందిపోయి కస్టమర్‌తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం, బిల్ తప్పనిసరిగా చెల్లించాలని యాజమాన్యం ఒత్తిడి తెచ్చిందని బాధితుడు ఆరోపించాడు, ఈ ఘటనతో కొంతసేపు హోటల్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇదే పిస్తా హౌస్‌లో గతంలో కూడా ఆహారంలో పురుగులు, బొద్దింకలు వచ్చిన ఘటనలు వెలుగులోకి వచ్చినప్పటికీ హోటల్ యాజమాన్యం చీమ కుట్టినట్లు కూడా లేదు ప్రజలు ఈ హోటల్ కి వచ్చి చూడకుండా బిర్యానీ తింటే వాళ్ళ ఆరోగ్య పరిస్థితి ఏమి అని కస్టమర్స్ నిలదీస్తున్నారు, ఇప్పటికైన పిస్తా హౌస్ ఇలాంటివి జరగకుండా చేసుకోవాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యలతో చెలగటం ఆడుతున్న పిస్తా హౌస్ సంబంధిత అధికారులు హోటల్‌పై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నీట్ నిర్వహణపై ఆప్ ఆందోళన

విశ్వంభర, హైదరాబాదు : దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం ప్రమాదకరంగా వ్యవహరిస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రాము గౌడ్ ఆరోపించారు. నీట్ యూజీ 2026 పరీక్షల నిర్వహణలో గందరగోళం, పేపర్ లీక్ ఆరోపణలు విద్యా వ్యవస్థ వైఫల్యాన్ని సూచిస్తున్నాయని తెలిపారు. జాతీయ స్థాయి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాల్సిన బాధ్యత నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై ఉన్నప్పటికీ, పరీక్ష అనంతరం లీక్ అంశాలు వెలుగులోకి రావడం విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపి, పూర్తి నిజాలు బయటపెట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు వెంటనే స్పష్టత ఇచ్చి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శక వ్యవస్థను తీసుకురావాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం ఆపాలని, యువత నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు.

ఆర్టీసీ సమస్యల గురించి డిపో మేనేజర్ ను కలిసిన సర్పంచ్

విశ్వంభర, మహేశ్వరం : మహేశ్వరంలో ఉన్నటువంటి టి జి ఎస్ ఆర్ టి సి డిపోకు గతంలో మహేశ్వరం టు షాద్ నగర్, అలాగే మహేశ్వరం నుండి జేబీఎస్ సికింద్రాబాద్, రాకపోకలు కొనసాగించి, గత కొన్ని రోజుల నుండి బస్సు నడపకపోవడంతో మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ పాలక వర్గ సభ్యులు తో కలిసి మహేశ్వరం డిపో ఆర్ టి సి మేనేజర్ హేమ సుధా ని కలిసి మహేశ్వరం నుండి షాద్ నగర్ వెళ్లే బస్సు బందు చేసినందుకు అలాగే మహేశ్వరం గ్రామం నుండి జేబీఎస్ సికింద్రాబాద్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం సర్పంచ్ శ్రీ మునగపాటి నవీన్ మాట్లాడుతూ, గ్రామంలో కార్మికులు వివిధ కంపనీల యందు పని చేయుటకు వెళ్తున్నవారికి , కాలేజీ, స్కూల్ విధ్యార్థిని, విధ్యార్థులకు గ్రామం నుండి హైదరాబాద్ నగరానికి రైతులు తమ యొక్క సరుకులను తీసుకెళ్లుటకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గ్రహించడం జరిగిందని, తెలుపూ ఈ సమస్యను పరిష్కరించుటకై డిపో మేనేజర్ మహేశ్వరం ని కలిసి మరికొన్ని అదనపు బస్సు సౌకర్యం కల్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమములో మహేశ్వరం గ్రామ ఉప సర్పంచ్ జొరల రమేశ్, వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవుల కాడి కిష్టామ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

విశ్వంభర, నెల్లికుదురు : శ్రీరామభక్త హనుమాన్ జయంతి మండల కేంద్రం నెల్లికుదురు,మునిగలవీడు,హనుమాన్ నగర్ తండ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నెల్లికుదురు శివ పార్వతి సహిత భక్త మార్కండేయ దేవాలయం నుండి అర్చకులు వెలుకూచి నాగయ్య శాస్త్రి, కమిటీ ప్రతినిధులు కూరపాటి వెంకటేశ్వర్లు, వేముల సుధాకర్ తదితరుల ఆధ్వర్యంలో హనుమంతుని జెండాలతో రంగనాయక స్వామి ఆలయం, శివాలయం, ముత్యాలమ్మ గుడి, పాటి మీది హనుమాన్ ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రామ లక్ష్మణ్ జానకి జై బోలో హనుమాన్ కి స్మరణలతో నెల్లికుదురు మారు మోగింది. ర్యాలీలో వేముల బాబ్జి,డా. రమణ, కస్తూరి శంకర్, భవాని ప్రసాద్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.మునిగలవీడులో..క హనుమాన్ ఆలయంలో సర్పంచి బొల్లికొండ చైతన్య నాగరాజు, శ్రీరామ భక్తమండలి నల్లాని పాపారావు,రవికిరణ్, అర్చకులు నాగయ్య శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు,పులిహోర వితరణ చేసి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.హనుమాన్ నగర్ తండాలో..అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమత్ జయంతి వేడుకలు అర్చకులు యోగానంద ఆధ్వర్యంలో వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకొ ని అర్చనలు చేసి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

విశ్వంభర, రామన్నపేట : యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ, బోగారం గ్రామాల్లో మంగళవారం రోజు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న హనుమాన్ దేవాలయములో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రోజున ఘనంగా హనుమాన్ జయంతిని నిర్వహించారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని రామన్నపేట మేజర్ గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు కొంపెల్లి విజయానందం, గోదాసు సుగ్రీవులు, లవణం ఉపేందర్, కోట సుధాకర్, జెల్లా వెంకటేష్ం, దోగిపర్తి సుభాష్, లవణం నరేందర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బోగారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో జరిగిన వేడుకల్లో భక్తులు హోమం, పూజ, అభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అన్నప్రసాద వితరణ దాత కోడి పాండునాథ్ వర్షిని దంపతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆంజనేయస్వామి దేవాలయం శాశ్వత చైర్మన్ జెల్లా మార్కండేయ, మాజీ సర్పంచ్ రాపోలు శివరంజని, మాజీ ఉపసర్పంచ్ జెల్లా శ్రీనివాస్, గ్రామ నాయకులు, దేవాలయం ప్రధాన అర్చకులు నిత్యానందం పంతులు, దేవాలయ సిబ్బంది మేడి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.